రాష్ట్రపతి దక్షిణాది విడిది ఖరారు

17న హైదరాబాద్‌కు రాక

సచివాలయంలో అధికారులతో సీఎస్ సమీక్ష

కంటోన్మెంట్, డిసెంబర్ 10: రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్ పర్యటన ఖరారైంది. శీతాకాల విడిది కోసం బొల్లారంలోని రాష్ట్రపతి నిలయానికి వస్తున్న ముర్ము నాలుగు రోజులపాటు ఇక్కడే బస చేయనున్నారు. రాష్ట్రపతి రాక నేపథ్యంలో సీఎస్ శాంతికుమారి ఏర్పాట్లను సమీక్షించారు. ఈ నెల 17వ తేదీన హైదరాబాద్ రానున్న రాష్ట్రపతి నాలుగు రోజులపాటు బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో బస చేయనున్నారు. 21వ తేదీన తిరిగి ఢిల్లీ వెళ్లనున్నారు. మంగళవారం రాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సచివాలయంలో వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో డీజీపీ జితేందర్, హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవిగుప్తా, ఆర్అండ్‌బీ ప్రత్యేక సీఎస్ వికాస్‌రాజ్, అగ్నిమాపక శాఖ డీజీ నాగిరెడ్డి, జీఏడీ కార్యదర్శి రఘునందన్‌రావు, సమాచార శాఖ ప్రత్యేక సీఎస్ హరీశ్, సీనియర్ పోలీసు అధికారులు, ఇతర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. రాష్ట్రపతి పర్యటన కోసం తగిన భద్రత, ట్రాఫిక్, బందోబస్తు, ఆరోగ్యం, రోడ్లు భవనాలు, మున్సిపల్, విద్యుత్, సంబంధిత శాఖలు కూడా బ్లూ బుక్ ప్రకారం ఏర్పాట్లు చేయాలని సీఎస్ ఆదేశించారు. పోలీస్, రోడ్లు, భవనాలు, జీహెచ్‌ఎంసీ, జలమండలి, అటవీ, విద్యుత్ తదితర శాఖల సిబ్బందితోపాటు కంటోన్మెంట్ బోర్డు, రక్షణశాఖ అధికారులు రాష్ట్రపతి పర్యటనపై దృష్టి సారించాలన్నారు. రాష్ట్రపతిగా ద్రౌపది ముర్ము బొల్లారం నిలయానికి రావడం ఇది మూడోసారి. సాధారణంగా వర్షాకాలం, శీతాకాలం విడిది కోసం ఇక్కడికి రావడం ఆనవాయితీ. కొన్ని కారణాల వల్ల దశాబ్దంన్నర నుంచి రాష్ట్రపతులు శీతాకాల విడిది మాత్రమే నిర్వహిస్తున్నారు. మధ్యలో ప్రణబ్ ముఖర్జీ ఒకసారి వర్షాకాల విడిది చేశారు. గత ఏడాది తొలిసారి శీతాకాలం విడిది కోసం వచ్చిన ముర్ము రాష్ట్రపతి నిలయాన్ని సామాన్యులు అన్ని రోజులు సందర్శించేలా అవకాశం కల్పించారు. రాష్ట్రపతి బస చేసే సమయంలో తప్ప మిగతా రోజుల్లో ఈ చారిత్రక భవనాన్ని సందర్శించే అవకాశం ఉన్నది.

పలు కార్యక్రమాల్లో పాల్గొననున్న రాష్ట్రపతి

ప్రత్యేక విమానంలో ఈనెల 17వ తేదీన మధ్యాహ్నం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నగరానికి చేరుకుంటారు. 18, 19 తేదీల్లో రాష్ట్రపతి నిలయంలోనే ఉంటారు. 20న సికింద్రాబాద్ సైనిక్‌పురిలోని సీడీఎం కాలేజ్‌లో జరిగే 'కలర్స్ ప్రజెంటేషన్'లో పాల్గొంటారు. అదేరోజు సాయంత్రం రాష్ట్రపతి నిలయంలో వివిధ రంగాల ప్రముఖులు, అధికారులతో కలిసి ఆమె తేనీటి విందులో పాల్గొంటారు. 21న ఉదయం కోఠి ఉమెన్స్ కళాశాలను సందర్శించి కళాశాల ఆవరణలో చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరిస్తారు. అనంతరం బేగంపేట్ ఎయిర్‌పోర్టుకు చేరుకొని ఢిల్లీకి బయలుదేరుతారు.

మద్యం మత్తులో పోలీసులపై దాడి

ఆరుగురిపై కేసు నమోదు

వెంగళరావునగర్, డిసెంబర్ 10: మద్యం మత్తులో ఆరుగురు వ్యక్తులు కలిసి ఓ మహిళా ఎస్సైతో దుర్భాషలాడుతూ విధులకు ఆటంకం కలిగించడమే కాకుండా అడ్డు చెప్పిన కానిస్టేబుల్‌పై దాడికి పాల్పడిన ఘటన ఎస్‌ఆర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన ప్రకారం.. సోమవారం అర్ధరాత్రి 1.15 గంటల సమయంలో ఎస్ఆర్‌నగర్ మహిళా ఎస్సై అఖిల, ఇతర సిబ్బంది గస్తీలో ఉండగా.. బల్కంపేట–అమీర్‌పేట రోడ్డులోని విష్ణు ఫైర్‌వర్క్స్ వద్ద ఆరుగురు వ్యక్తులు గుమిగూడి ఉన్నారు. వారిని అక్కడి నుంచి వెళ్లిపోవాలని ఎస్సై అఖిల సూచించినప్పటికీ వారు వినకుండా ఎస్సైని దుర్భాషలాడుతూ చార్మినార్‌కు వస్తే తామేంటో చూపిస్తామని హెచ్చరించారు. దీంతో ఆ యువకులను అక్కడి నుంచి పంపించబోయిన కానిస్టేబుల్ టి.మోహన్‌రావుపై నిందితుల్లో ఒకరు దాడి చేశారు. వెంటనే అప్రమత్తమైన ఇతర పోలీసు సిబ్బంది అక్కడికి చేరుకుని ఆ ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు వీరంతా బజాజ్ ఫైనాన్స్ సంస్థలో పని చేస్తున్నట్లు గుర్తించారు. నిందుతుల్లో ఎ.వెంకటేశ్(34) మినహా డీ.మల్లేశ్(32), పి.శంకర్‌రెడ్డి(47), ఆర్.సాయికృష్ణ(26), ఎస్.కిరణ్‌కుమార్(39), శివప్రసాద్ గౌడ్(42) మద్యం తాగి ఉన్నట్లు బ్రీత్ ఎనలైజర్ పరీక్షల్లో గుర్తించారు. నిందితులపై కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

కాసులకు కక్కుర్తి!

చెయ్యి తడపందే ఫైల్ ముందుకు తీసుకెళ్లని కోర్టు కానిస్టేబుళ్లు

- అరెస్ట్ నుంచి తీర్పు వరకు..
- ఠాణా నుంచి కోర్టులకు వారధులు
- కౌంటర్ వేయాలన్నా.. వారెంట్ ఇవ్వాలన్నా..
- నెల వారీగా లక్షల్లో దందాలు
- డబ్బు లివ్వలేదంటే ఎన్నో తిరకాస్తులు

సిటీబ్యూరో/వెంగళరావునగర్, డిసెంబర్ 10(నమస్తే తెలంగాణ): ఠాణా నుంచి కోర్టుకు ఫైల్ వెళ్లాలన్నా... కోర్టులో బెంచ్‌పై ఫైల్ కదులాలన్నా ఆయా పోలీస్‌స్టేషన్లకు చెందిన కొంత మంది కానిస్టేబుళ్ల చెయ్యి తడపాల్సిందే. నిందితుడు, వారి తరపు బంధువులో, న్యాయవాదో ఆ కానిస్టేబుళ్ల జేబులో కొంత బరువు పెడితేనే అక్కడ పని అవుతుంది. పోలీస్‌స్టేషన్‌కు, కోర్టుకు అనుసంధానంగా ఉండే ఈ కోర్టు కానిస్టేబుల్స్‌పై పలు ఆరోపణలు వస్తున్నా వారిపై మాత్రం అధికారులు చర్యలు తీసుకోరు. కోర్టులో పని కావాలంటే ఆ కోర్టు కానిస్టేబుళ్లతోనే ఆయా ఎస్‌హెచ్‌ఓలు, ఏసీపీలు, డీసీపీలు పని చేయించుకోవాల్సి ఉంటుంది. ఇలా కోర్టు కానిస్టేబుల్స్ అధికారులను సైతం ఆడిస్తుంటారు. ప్రతి పోలీస్‌స్టేషన్ నుంచి ఆయా కోర్టు వ్యవహారాలు చూసేందుకు కానిస్టేబుల్స్ ఉంటారు. నిందితుడు అరెస్టయి కోర్టుకు వెళ్లాడంటే అక్కడి నుంచి కోర్టు కానిస్టేబుళ్ల ముడుపుల వ్యవహారం ప్రారంభమవుతుంది. కోర్టులో సరైన సమయానికి జడ్జీ ముందు ప్రవేశపెట్టాలన్నా ఆ కోర్టు కానిస్టేబుల్ చేతిలోనే ఉంటుంది. రిమాండ్ నుంచి ట్రయల్స్ వరకు వీళ్లతో పని ఉంటుంది. కోర్టు కానిస్టేబుళ్ల వ్యవహారం తెలిసినా కూడా అన్ని వ్యవస్థలు మనకెందుకులే అన్నట్లుగా వ్యవహరిస్తుంటాయి. నిందితుడు బెయిల్ పిటిషన్ వేసుకున్నా, దానికి కౌంటర్ వేయాలంటే పోలీస్‌స్టేషన్ నుంచి ఫైల్స్ తీసికెళ్లి పీపీకి ఇవ్వాలి, ఆ తరువాత పీపీ కౌంటర్ వేస్తాడు. పోలీస్‌స్టేషన్ నుంచి అన్ని ఫైల్స్ తీసుకొచ్చేందుకు ఎంతో కొంత ఇచ్చుకోవాల్సిందే. పోలీసులు రికవరీ చేసిన వస్తువులు కోర్టులో జమ చేయాలన్నా, జమ చేసిన వస్తువులు బాధితులు ఇప్పించాలన్నా, వారెంట్లు ఎగ్జిక్యూట్ చేయాలన్నా అన్నింటికీ కానిస్టేబుళ్ల చెయ్యి తడపాల్సిందే. ప్రతి రెండేళ్లకోసారి కోర్టు కానిస్టేబుళ్లను మార్చాలంటూ బార్ అసోసియేషన్లు ఉన్నతాధికారులకు పలు వినతిపత్రాలు అందించినా, వారికి అన్ని తెలుసంటూ ఉన్నతాధికారులు సైతం ఆ విషయాన్ని పక్కన పెట్టేస్తుంటారు.

శిక్ష పడాలా? కొట్టేయాలా..?

కేసుల్లో నిందితులకు శిక్ష పడాలన్నా, ఆ కేసు కొట్టేయాలన్నా ప్రధాన భూమిక కోర్టు కానిస్టేబుళ్ల చేతిలోనే ఉంటుంది. ఆయా కేసుల్లోని సాక్ష్యులకు సమన్లు జారీ చేసి వాళ్లను కోర్టుకు తీసుకొచ్చే బాధ్యత కోర్టు కానిస్టేబుళ్లదే కావడం ఇందుకు ప్రధాన కారణం. కొందరు కానిస్టేబుల్స్ సాక్ష్యులను కూడా ప్రభావితం చేస్తున్నారనే ఆరోపణలున్నాయి. నిందితులు డబ్బున్న వారైతే కానిస్టేబుళ్లను మేనేజ్ చేసుకుంటూ ఒక ఒప్పందం చేసుకుంటారని సమాచారం. దాంతో సాక్ష్యులను రాజీకుదిర్చి కోర్టులో ఆయా కేసుల్లో సాక్ష్యం లేకుండా చేయడం, తప్పుగా చెప్పడం వంటివి కూడా చేస్తున్నారనే ఆరోపణల ఉన్నాయి. కోర్టు కానిస్టేబుల్స్‌తో పెట్టుకుంటే ఏదైనా జరగొచ్చనే భయంతో నిందితులు నోరు మెదపకుండా అడిగినంతా ఇచ్చేస్తున్నారని సమాచారం. లోక్ అదాలత్ వచ్చిందంటే అటూ ఫిర్యాదుదారులు, ఇటూ నిందితులిద్దరిని పిలిపించడం, వారిని కొన్ని సందర్భాల్లో బలవంతంగా రాజీ కుదిర్చి రెండు వైపుల నుంచి వసూళ్లకు పాల్పడుతున్న వాళ్లు కూడా ఉన్నారనే ఆరోపణలు ఉన్నాయి. కోర్టు కానిస్టేబుళ్లలో కొందరు నిజాయితీగా పనిచేస్తున్నా.. చాలా మంది ప్రతిరోజు జేబు నింపుకోకుండా ఇంటికి వెళ్లరనే ఆరోపణలు ఉన్నాయి. ఆయా కేసులను బట్టి వీళ్లు సాధారణ ఠాణాల్లో ప్రతిరోజు రూ.2వేల నుంచి రూ.5వేల వరకు కనీసం వసూలు చేస్తున్నట్లు, వెస్ట్‌జోన్‌లోని కొన్ని పోలీస్‌స్టేషన్లలో కొందరు కానిస్టేబుల్స్ రోజు రూ.20వేల నుంచి రూ.25వేల వరకు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. నెల వారీగా లక్షల్లో టార్గెట్లు పెట్టుకొని వసూళ్లకు పాల్పడుతున్నారు. అయితే మార్నింగ్ కోర్టుల వద్ద సైతం ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్‌కు సంబంధించిన కోర్టు కానిస్టేబుళ్ల వసూళ్ల పర్వం నిరాటంకంగా జరుగుతుందనే ఆరోపణలున్నాయి. గత నెల 13వ తేదీన వెస్ట్‌జోన్‌లోని ఒక ఠాణాలో అన్నదమ్ముళ్ల మధ్య జరిగిన గొడవపై కేసు నమోదైంది. ఈ కేసులో నిందితుడిగా దేవాదాయశాఖలో పనిచేసే ఉద్యోగస్తుడితోపాటు అతడి కొడుకును చేర్చారు. ఛార్జీషీట్ వేసి కోర్టుకు రమ్మని చెప్పారు. అయితే 'కోర్టులో మీ ఫైల్ పెట్టాలంటే మాకు రూ.5వేలు ఇవ్వాందే' అంటూ డిమాండ్ చేసి చివరకు రూ.3వేలు వసూలు చేశారు. అయితే కోర్టులోనే ఒక గదిలో తలుపులు మూసి ఈ కానిస్టేబుళ్లు తమ అవినీతి దందా చేయడం కొసమెరుపు.

స్నేహితులతో కలిసి తాత ఇంట్లో చోరీ

- జువైనల్ హోంకు ఐదుగురు మైనర్ల తరలింపు
- 13 తులాల బంగారు ఆభరణాలు స్వాధీనం

నారాయణగూడ పీఎస్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న సుల్తాన్‌బజార్ ఏసీపీ శంకర్

హిమాయత్‌నగర్, డిసెంబర్ 10: తన స్నేహితులతో కలిసి తాత ఇంట్లో మనవడు దొంగతనం చేసిన ఘటన నారాయణ గూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. మంగళవారం నారాయణగూడ పీఎస్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఇన్‌స్పెక్టర్ యు.చంద్రశేఖర్, డీఐ నాగార్జున, డీఎస్సై వెంకటేశ్‌తో కలిసి సుల్తాన్ బజార్ ఏసీపీ శంకర్ కేసుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. గాంధీకుటీర్ బస్తీలో నివాసం ఉండే యర్రవెల్లి శ్రీధర్(75) రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి. అతడి భార్యకు క్యాన్సర్ వ్యాధి రావడంతో 12 ఏండ్ల కిందట మృతి చెందింది. ఆమెకు సంబంధించిన బంగారం, వెండి ఆభరణాలు కలిపి 14 తులాలతో పాటు రూ.20వేల నగదును ఇంట్లోని బీరువాలో భద్రపరిచాడు. అయితే బాధితుడు శ్రీధర్ మనవడు (మైనర్) తన స్నేహితులను కలిసినప్పుడు మా తాత వద్ద బంగారం, డబ్బులు బాగా ఉన్నాయని చెప్పగా.. వాటిని చోరీ చేద్దామని ఇంటి తాళాలు తీసుకోవాలని చెప్పారు. దీంతో ఆ బాలుడు ఇంటి తాళాలు ఇవ్వాలని పలుమార్లు అడిగినా తాత శ్రీధర్ ఇవ్వలేదు. ఈ నెల 7వ తేదీన చపాతీలు తెచ్చుకునేందుకు బయటకు వెళ్తున్న క్రమంలో తాను టీవీ చూస్తానని అడగడంతో ఇంటికి తాళం వేయకుండా శ్రీధర్ బయటకు వెళ్లాడు. ఈనెల 8వ తేదీన తన కొడుకు శ్రీనివాస్‌కు డబ్బులు ఇచ్చేందుకు బీరువా తీసి చూడగా అందులో దాచిన బంగారు ఆభరణాలు, నగదు కన్పించలేవు. దీంతో ఆందోళన చెందిన శ్రీధర్ తన మనవడు, అతడి స్నేహితులే చోరీ చేసినట్లు అనుమానించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో బాధితుడు శ్రీధర్ ఫిర్యాదు మేరకు క్రైం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. శ్రీధర్ మనవడిని పోలీసులు విచారించగా.. బంగారు ఆభరణాలు, నగదు తీసుకెళ్లినట్లు ఒప్పుకున్నాడు. వారి వద్ద నుంచి 13తులాల బంగారు ఆభరణాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. బాధితుడు శ్రీధర్ మనవడితోపాటు మరో నలుగురు మైనర్ బాలురను అరెస్ట్ చేసి జువైనల్ హోంకు తరలించినట్లు ఏసీపీ శంకర్ తెలిపారు.

సీఈఐఆర్ పోర్టల్‌కు ఫిర్యాదులు

45 రోజుల్లో 1100 ఫోన్లు రికవరీ

బాధితులకు ఫోన్లను అందజేసిన సైబరాబాద్ క్రైమ్స్ డీసీపీ

బాధితురాలికి ఫోన్‌ను అందజేస్తున్న క్రైమ్స్ డీసీపీ కె. నర్సింహ

సిటీబ్యూరో, డిసెంబర్ 10(నమస్తే తెలంగాణ): దొంగిలించిన 1100 సెల్ ఫోన్లను సైబరాబాద్ పోలీసులు రికవరీ చేసి బాధితులకు అప్పగించారు. మంగళవారం సైబరాబాద్ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో క్రైమ్స్ డీసీపీ కె. నర్సింహ ఈ సెల్‌ఫోన్లను బాధితులకు అందజేశారు. 45 రోజుల్లో సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టార్(సీఈఐఆర్) పోర్టల్‌లో వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా ఈ సెల్‌ఫోన్లను రికవరీ చేసినట్లు డీసీపీ వివరించారు. రికవరీ చేసిన ఫోన్ల విలువ రూ.3.3కోట్లు ఉంటుందన్నారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ.. నేడు సెల్‌ఫోన్ అనేది నిత్యావసర వస్తువుగా మారిందని, అందులో ఉండే డేటా కూడా చాలా విలువైందని, దానిని కాపాడుకోవాలన్నారు. బ్యాంకు ఖాతాలు, వాటి పాస్‌వర్డ్‌లు కూడా అందులోనే ఉంటున్నాయని, ఇలాంటి డేటాను ఫోన్లలో ఎలా భద్రపర్చుకోవాలనే విషయాలను ఆయన వివరించారు. సీఈఐఆర్ పోర్టల్ అందుబాటులోకి వచ్చినప్పటి నుంచి సైబరాబాద్ పోలీసులు 7500 ఫోన్లను రికవరీ చేశారని, అందులో ఈ ఏడాది 5500 ఫోన్లను రికవరీ చేసినట్లు తెలిపారు. మాదాపూర్, బాలానగర్, మేడ్చల్, రాజేంద్రనగర్, శంషాబాద్ సీసీఎస్ విభాగాలతో పాటు ఆయా జోన్ల లాఅండ్‌ఆర్డర్ పోలీస్, ఐటీ సెల్ సంయుక్తంగా ఈ రికవరీ చేశాయన్నారు. ఈ సందర్భంగా పోయిన ఫోన్ చేతికి తిరిగి అందడంతో పలువురు బాధితులు వారి అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

అడ్డదారిలో కర్ణాటక క్షీర భాగ్య స్కీమ్ మిల్క్ పౌడర్ విక్రయం

పాత నేరస్థుడి అరెస్ట్

సిటీబ్యూరో, డిసెంబర్ 10(నమస్తే తెలంగాణ): కర్ణాటక రాష్ట్రంలో స్కూల్ విద్యార్థులకు ప్రభుత్వం 'క్షీర భాగ్య స్కీమ్' కింద స్కూల్ విద్యార్థులకు పంపిణీ చేసే 'నందిని మిల్క్ పౌడర్'ను అడ్డదారిలో తెచ్చి ఎక్కువ ధరకు విక్రయిస్తున్న ఓ వ్యక్తిని సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. టాస్క్‌ఫోర్స్ డీసీపీ సుదీంధ్ర కథనం ప్రకారం.. సికింద్రాబాద్ భోలక్‌పురాకు చెందిన చిట్టబోయిన దామోదర్ మిల్క్ పౌడర్ బిజినెస్ చేస్తుంటాడు. గతంలో కూడా అక్రమంగా పాల పౌడర్ తెచ్చి విక్రయిస్తుండటంతో పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ క్రమంలోనే ఇటీవల కర్ణాటకకు చెందిన రవి అనే వ్యక్తి వద్ద నుంచి అక్రమ పద్ధతిలో కిలో రూ.180కి కొంటూ ఇక్కడ రూ.240కి విక్రయిస్తున్నాడు. విశ్వసనీయ సమాచారంతో ముషీరాబాద్ పోలీసులతో కలిసి సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు దామోదర్‌ను అదుపులోకి తీసుకున్నారు. నిందితుడి వద్ద నుంచి 780 కిలోల మిల్క్‌పౌడర్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ పౌడర్‌ను బయట విక్రయించరాదని పోలీసులు వెల్లడించారు.

మేడ్చల్‌లో డ్రగ్స్ కలకలం

పది రోజుల వ్యవధిలో రెండోసారి పట్టివేత

ఆర్టీసీ బస్టాండ్‌లో 600గ్రా. మాదకద్రవ్యం లభ్యం

పోలీసుల అదుపులో నిందితుడు

నిందితుడిని పట్టుకున్న పోలీసులు

మేడ్చల్, డిసెంబర్ 10: మేడ్చల్ ఆర్టీసీ బస్టాండ్‌లో డ్రగ్స్ పట్టుబడటం కలకలం రేపింది. గత నెల 30వ తేదీన యాదాద్రిలో మూతపడిన పరిశ్రమలో మెఫెడ్రోన్ మాదకద్రవ్యాన్ని తయారు చేస్తున్న ఓ వ్యక్తిని మేడ్చల్‌లోని పారిశ్రామికవాడలో యాంటీ నార్కోటిక్ బ్యూరో అధికారులు కిలో మెఫెడ్రోన్‌తో పట్టుకున్న విషయం తెలిసిందే. మంగళవారం మరోమారు మత్తు పదార్థాన్ని యాంటీ నార్కోటిక్ బ్యూరో అధికారులు మేడ్చల్‌లో పట్టుకోవడంతో చర్చనీయాంశంగా మారింది. విశ్వసనీయ సమాచారం మేరకు యాంటీ నార్కోటిక్ బ్యూరో అధికారులు సోమవారం మేడ్చల్ బస్టాండ్‌కు చేరుకొని నిఘా పెట్టారు. ఓ వ్యక్తి బస్సులో నుంచి మత్తుపదార్థంతో దిగగానే అధికారులు పట్టుకున్నారు. అతడిని అదుపులోకి తీసుకొని, తన వద్ద ఉన్న డ్రగ్స్ బస్టాండ్ ఆవరణలో ఆర్టీసీ కార్గో కార్యాలయంలో తూకం వేశారు. దాదాపు 600 గ్రాములు బరువు ఉన్నట్టు గుర్తించారు. నిందితుడిని, డ్రగ్స్‌తో పాటు మేడ్చల్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. పూర్తి వివరాలు వెల్లడి కావాల్సి ఉంది. నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

సైబరాబాద్ పోలీసులకు 'డీఎస్‌సీఐ ఎక్సలెన్స్-2024 అవార్డు'

సిటీబ్యూరో, డిసెంబర్ 10(నమస్తే తెలంగాణ): డేటా సెక్యూరిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా(డీఎస్‌సీఐ) ఎక్సలెన్స్ అవార్డు–2024 సైబరాబాద్ పోలీసులను వరించింది. దీనిపై సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి హర్షం వ్యక్తం చేశారు. ఢిల్లీలో జరిగిన నాస్కామ్–డీఎస్‌సీఐ యానివల్ సెక్యూరిటీ సమ్మిట్‌లో ఈ వార్డును సైబరాబాద్ పోలీసుల తరపున సైబర్‌క్రైమ్ డీసీపీ శ్రీబాల అందుకున్నారు. ఈ అవార్డును మంగళవారం సైబరాబాద్ పోలీస్ కమిషనర్‌కు ఆమె అందజేశారు.

ఆగిన బైక్‌ను ఢీకొట్టిన కారు..

చిన్నారికి తీవ్రగాయాలు

కేపీహెచ్‌బీ కాలనీ, డిసెంబర్ 10: రోడ్డుపై ఉన్న బైక్‌ను అతివేగంగా వచ్చిన కారు ఢీకొట్టడంతో చిన్నారికి తీవ్రగాయాలయ్యాయి. కేపీహెచ్‌బీ కాలనీ పోలీసులు తెలిపిన ప్రకారం... ప్రగతినగర్‌కు చెందిన మేడూరి అశోక్‌చక్రవర్తి భార్యపిల్లలతో కలిసి నివసిస్తున్నాడు. తిరువూరు నుంచి వస్తున్న భార్య, కూతురిని తీసుకొచ్చేందుకు అశోక్ చక్రవర్తి తన ద్విచక్ర వాహనంపై కేపీహెచ్‌బీ కాలనీలోని జేఎన్‌టీయూహెచ్ చౌరస్తాకు వచ్చాడు. అనంతరం భార్య, కూతురు స్వేచ్ఛ(రెండేండ్ల 10 నెలల)ను బైక్‌పై ఎక్కించుకుని ఇంటికి వెళ్లేందుకు సిద్ధమయ్యాడు. ఈ క్రమంలో వెనుక నుంచి దూసుకొచ్చిన టాటా నెక్సాన్ ఈవీ కారు అతివేగంగా బైక్‌ను ఢీకొట్టగా తల్లీకూతుళ్లకు తీవ్రగాయాలయ్యాయి. వెంటనే వైద్యశాలకు తరలించి చికిత్స చేయిస్తున్నారు. కాగా, చిన్నారి స్వేచ్ఛ పరిస్థితి విషమంగా ఉన్నది. కారు డ్రైవర్ మద్యం మత్తులో అతివేగంగా కారు నడిపినట్లు గుర్తించారు. అశోక్‌చక్రవర్తి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పొలం వద్దకు వెళ్తుండగా.. పుస్తెలతాడు స్నాచింగ్

బాధితురాలు అత్వెల్లి బసవమ్మ

శామీర్‌పేట, డిసెంబర్ 10: ఓ మహిళ నడుచుకుంటూ పొలం వద్దకు వెళ్తుండగా మెడలోని పుస్తెల తాడును అపహరించుకుపోయారు. ఈ ఘటన శామీర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం చోటుచేసుకున్నది. పోలీసులు, బాధితురాలి కథనం ప్రకారం... మూడుచింతలపల్లి మండల కేంద్రానికి చెందిన అత్వెల్లి బసవమ్మ పొలం పనుల నిమిత్తం వ్యవసాయ పొలానికి నడుచుకుటూ వెళ్తున్నది. ఆ సమయంలో రామాలయం దాటుతుండగా వెనుక నుంచి గుర్తు తెలియని దుండుగులు ఓ ద్విచక్ర వాహనంపై వచ్చి మెడలోని పుస్తెల తాడును లాగారు. గమనించిన బాధితురాలు పెద్దగా కేకలు వేస్తూ ప్రతిఘటించింది. దీంతో ఈ స్నాచింగ్‌లో 4 తులాల పుస్తెల తాడులోని కొంతభాగం అపహరణకు గురైనట్లు బాధిత మహిళ తెలిపింది. విషయం తెలుసుకున్న శామీర్‌పేట సీఐ శ్రీనాథ్, ఎస్ఐలు హరిక, దశరథ్, పరశురామ్ సంఘటన స్థలానికి చేరుకుని పంచనామా నిర్వహించారు. బాధితురాలి వద్ద పూర్తి వివరాలు సేకరించిన పోలీసులు స్నాచింగ్‌కు పాల్పడిన వ్యక్తులను పట్టుకునేందుకు సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నారు. టీమ్‌లుగా ఏర్పడిన పోలీసులు 24 గంటల్లోనే చైన్ స్నాచింగ్ పాల్పడిన దుండగులను పట్టుకుంటామన్నారు.

లారీ ఢీకొని వ్యక్తి మృతి

సుమన్(ఫైల్)

చర్లపల్లి, డిసెంబర్ 10: లారీ ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన చర్లపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసుల కథనం ప్రకారం.. చర్లపల్లి డివిజన్ పరిధిలోని చిన్న చర్లపల్లిలో నివాసముండే బదావత్ సుమన్(35) ప్రైవేట్ ఉద్యోగం చేసుకుంటూ తన కుటుంబ సభ్యులతో కలిసి నివాసముంటున్నాడు. కాగా, మంగళవారం ఉదయం సుమన్ ఇంటి నుంచి తన ద్విచక్ర వాహనంపై వస్తుండగా చర్లపల్లి పారిశ్రామికవాడలోని ఐఓసీఎల్ జైలు పెట్రోల్ పంపు వద్ద అతివేగంగా, అజాగ్రత్తగా జీహెచ్‌ఎంసీ చెత్త తొలగించే లారీ(నంబర్ టీఎస్08 యూజే 4243) వచ్చి సుమన్‌ను ఢీకొట్టింది. దీంతో వాహనాదారులు, స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. మెరుగైన చికిత్స కోసం వైద్యశాలకు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. దీంతో పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని పోస్టు మార్టం నిమిత్తం వైద్యశాలకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

రైల్లో గృహిణి అదృశ్యం

గృహిణి ప్రేమవల్లి(ఫైల్)

కాచిగూడ, డిసెంబర్ 10: నాగర్‌సోల్ రైల్లో ప్రయాణిస్తున్న గృహిణి అదృశ్యమైంది. కాచిగూడ రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప తెలిపిన ప్రకారం.. తమిళనాడులోని సేలం ప్రాంతానికి చెందిన కన్నన్ భార్య ప్రేమవల్లి(46)15 రోజుల కిందట కొండాపూర్‌లో ఉండే కూతురు ఇంటికి వచ్చింది. ఈనెల 8వ తేదీన తల్లి సేలంకు వెళ్లడానికి కూతురు సుప్రిత కాచిగూడ రైల్వేస్టేషన్‌లో నాగర్‌సోల్ రైలు ఎక్కించింది. ఇప్పటికి తల్లి ఇంటికి వెళ్లకపోవడం, కూతురు ఫోన్ చేసినప్పటికీ ఫోన్ స్విచ్ఛాఫ్ రావడంతో అనుమానం వచ్చి మంగళవారం కూతురు సుప్రిత కాచిగూడ రైల్వేస్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. కూతురు ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు కాచిగూడ రైల్వే సీఐ తెలిపారు.

ఆటో అపహరణ

దుండిగల్, డిసెంబర్ 10: ఇంటి ముందు పార్కింగ్ చేసిన ఓ ప్యాసింజర్ ఆటో చోరీకి గురైన ఘటన దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దుండిగల్ మున్సిపాలిటీ పరిధి, సారెగూడెంనకు చెందిన గోనె సాయిబాబా అనే ఆటో డ్రైవర్ ఎప్పటిలాగే తన ప్యాసింజర్ ఆటోను సోమవారం రాత్రి 10 గంటల సమయంలో ఇంటి ముందు పార్కింగ్ చేసి తాళం వేసి పడుకున్నాడు. మంగళవారం ఉదయం లేచి చూసేసరికి ఆటో కనిపించలేదు. దీంతో కంగు తిన్న ఆటోడ్రైవర్ వేసిన తాళాలు వేసినట్టే ఉండి ఆటో కనిపించకుండా పోవడంతో ఆశ్చర్యానికి గురయ్యాడు. చుట్టుపక్కల వెతికినా ఫలితం లేకపోవడంతో దుండిగల్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

GOLD FINANCE

★SLNS Jewellary Work: అన్ని బ్యాంకులు మరియు Pvt. Finance కంపెనీలలోని మీ Gold విడిపించి, ప్రస్తుత మార్కెట్ ధరకు కొనబడును. Ph: 6309617426. NT-339397

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-326601

CHITS & DEPOSITS

★కపిల్ చిట్స్ (Since 45 years)లో 5 లక్షలు, 10, 25, 50 లక్షలు & 1 Crore చిట్స్ కలవు. 10 Months & 20 Months కమిట్‌మెంట్. ఫోన్: 8464919899. NT-326882

OLD AGE HOME

★వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990, 8074327715. NT-326901

మహాదేవ టూర్స్

★మహాదేవ టూర్స్: కాశీయాత్ర-17/02, 02/03, ముక్తినాథ్-14/03, చార్‌ధామ్-04/05. సంప్రదించండి @ 9676637578. NT-326611

PLOT FOR SALE

★కేవలం 2 లక్షలు 121 గజాల ప్లాట్. డౌన్ పేమెంట్ 51 వేలు, EMI 6 వేలు 25 నెలలు. మహోగని మరియు అంజీరా మొక్కలతో @ నారాయణఖేడ్. 9182841420. NT-326810

WANTED

★హైదరాబాద్ పరిసర ప్రాంతాలలో పని చేయుటకు "BLUE DART" కొరియర్ సంస్థకు "డెలివరీ బాయ్స్" కావలెను. Own వెహికల్ + Driving Licence must. Contact: 7287866961. NT-339206

★అజీజ్ నగర్ సమీపాన ప్రముఖ ఇంటర్నేషనల్ స్కూల్‌కి సెక్యూరిటీ గార్డులు కావలెను. Q: 10th, Age: 18–45, జీతం: 14K + ఫుడ్ + వసతి. స్టేషన్ నుండి లేదా గ్రామ సర్పంచ్ నుండి క్లియరెన్స్ లెటర్ Must. M.J.Murthy, 9849079995, 7386173670. NT-339207

★త్రినేత్ర హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. 8520980099 / 8520874499. NT-338976-All

CHANGE OF NAME

★I, KUDARI SAMSON RAJA VARDHAN, H.No. 1-5-829, Road-3B, New Maruti Nagar, Kothapet, Hyderabad-500 060, Telangana. Changed My Name from KUDARI SAMSON RAJ VARDHAN to KUDARI SAMSON RAJA VARDHAN, S/o. Late Kudary Setha Vardhana Rao. NT-Jella

★I, RAJNIKANTH, H.No. 2-5-136, Jaipuri Colony, Nagole, Uppal Mandal, Medchal-Malkajgiri District-500 068, Telangana. Changed My Name from RAJNIKANTH to JAKKALKAR RAJNIKANTH, S/o. Jakkalkar Shankar. NT-Jella

★I, ABDUL NISAR, S/o. Abdul Sattar, R/o. 4-25-106/A/S, Wadi-E-Mahmood Dairy Farm, Pillar No. 218, Rajendra Nager, KV Rangareddy, Telangana-500 052 have Changed My Name to MOHAMMED ABDUL NISAR. NT-12588

★I, RAHAMTHUNNISA, W/o. Syed Gouse Pasha, H.No. 48-383/103, Ganesh Nagar, Chintal, Quthbullapur, Medchal-Malkajgiri Dist. Changed My Name as RAHAMATUNNISA all Record purpose. NT-99249

CHANGE OF NAME

★I, PINAL PRASUN PATEL, W/o. Prasun Patel, R/o. Plot No. 174, Motilal Nehru Nagar, St.No. 2, Begumpet, have Changed My Name to PINAL PATEL. NT-39706

★I, SUMITRA GANGINENI, W/o. Gangineni Sanjeev Kumar, R/o. H.No. 6-26, F.No. 308, JP Nivas, Nacharam, Medchal-500 076, T.S. Changed My Name as GANGINENI ANJALI SUMITHRA. NT-337351

★I, VALLAPREDDY SHALINI, D/o. Vallapreddy Elender Reddy, R/o. H.No. 3-107/18/1, Shivapuri Colony, Boduppal (V), Medipally (M), Medchal-Malkajgiri Dist., T.S. I have Changed My Name & My Father Name from VALLAPUREDDY SHALINI to VALLAPREDDY SHALINI & VALLAPUREDDY ELENDER REDDY to VALLAPREDDY ELENDER REDDY. NT-Par

★I, Smt. SUNITA SINGH CHAUHAN, D/o. Late Thakur Prasad Chauhan, Occupation: Pvt. Service and permanent Resident of House No. TF-1, Plot No. 06, Nyaykhand-1, Indirapuram, Shipra Sun City, PO: Shipra Sun City, Ghaziabad District, Uttar Pradesh-201 014, presently came down to Hyderabad. I have Changed the Name of My Son as "AARRISH SINGH" as per the sworn affidavit before the Notary on the day of 10th December, 2024 at Hyderabad. NT-326850

LOST

★I, Smt. KOLAGANI LILY, W/o. Syed Saleemulla, R/o. Flat No. 208, A Block, 2nd Floor, BRC Sree Hemadurga Siva Hills, Puppalaguda, Manikonda, RR Dist., T.S-500 089. That I Lost My Paternal Aunty Namely KOLAGANI CHANDRAHAS Original Sale Deed bearing Document No. 233 of 1979, Reg. at SRO Mahabubabad, Lost on Dated 02-12-2024, while travelling at Narsingi Bus Stop area. If any found, please Call: 9010807782. NT-326849

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-

పూర్తి వివరాలకు: 'నమస్తే తెలంగాణ' ప్రధాన కార్యాలయం, #8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857

దిల్‌సుఖ్‌నగర్: 9182777805
మల్కాజ్‌గిరి, E.C.I.L: 9182777125
L.B.నగర్, వనస్థలిపురం: 9182777209
ఉప్పల్, తార్నాక: 9182777806
అమీర్‌పేట్, మెహిదీపట్నం: 9182777126
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్: 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్: 9182777205